40

# క్రైస్తవులకు పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడు

## (రోమా 8)

దేవుని ఆత్మ క్రైస్తవులకు సహాయం చేయడాన్ని గూర్చి చెప్పడానికి చాల సంగతులు రోమా 8లో ఉన్నాయి. రోమా 8 పై పాఠాలలో దీనిమీద కామెంట్స్ చెదరియున్నాయి. ఒకే స్టడీలో ఈ అంశంలోని కీలక విషయాలను ఒక చోటుకు సమకూర్చాలని నీవు కోరవచ్చు. ఈ క్రింది వివరణ అలా చేయడంలో ఒక విధానమైయుంది. ఆలోచనలన్నీ ఏకంగా ఎలా అతుకుతాయో చూపడానికి కొన్ని విషయాలను తిరిగి చెప్పాను. కాని ప్రాథమికంగా యిక్కడ చెప్పిన ఆలోచనలు యితర పాఠాలనుండి భర్తీ చేయబడతాయి.

### పరిశుద్ధాత్మ క్రైస్తవులకు ఏ విధమైన సహాయాన్ని యిస్తాడు?

మనం బాప్తిస్మము పొందినప్పుడు, దేవుడు మనకు పరిశుద్ధాత్మ అను వరమును అనుగ్రహిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:38; 5:32; గలతీయులకు 4:6 చూడు). ఆది సంఘంలో సయితం, ఈ వరము యొక్క ఉద్దేశము, అద్భుతములు చేయునట్లు క్రైస్తవులను బలపరచుట కాదు. (క్రైస్తవులందరికి ఈ వరము ఉంది, కాని అందరు అద్భుతములు చేయలేదు.) ఈ వరము యొక్క ఉద్దేశమేమి? నేడు క్రైస్తవులుగా మనకొరకు పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడు?

దూరస్థుడైన పాపికి లేని ఏదోయొకటి క్రైస్తవునికి ఉంది.[1] క్రైస్తవునికొరకు పరిశుద్ధాత్మ ప్రతిదీ చేయడు, కాని ఆయన ఏదోయొకటి చేస్తాడు. ఫిలిప్పీయులకు 1:20లో "**ఆత్మ** సమృద్ధిగా కలుగుటను గూర్చి" పౌలు సూచించాడు. "కలుగుట" అనేది "సమృద్ధిగా కలుగుటగా" తెలుపబడింది. దేవుడు తన ఆత్మద్వారా సమృద్ధిగా మనకు కలిగించాడు.

దేవుని పిల్లల జీవితాల్లో పరిశుద్ధాత్మ పనిమీద ప్రాముఖ్యమైన లేఖనభాగం రోమా 8వ అధ్యాయము. ఈ అధ్యాయము పరిశుద్ధాత్మను 20 పర్యాయములవరకు ప్రస్తావించింది. పరిశుద్ధాత్మ క్రైస్తవులకు ఏమి చేస్తాడో నేర్చుకొనడానికి రోమా 8ని సర్వే చేద్దాం.

## జీవితంమీద విజయం (8:1-10)

వచనం 1లో "కాబట్టి" అనేది అధ్యాయం 7ను సూచిస్తుంది. మానవ ఆత్మయొక్క ఓటమిని గూర్చి అది పలుకుతోంది (7:15, 18, 19, 24 గమనించు). ఇప్పుడు, ఏదియేమైనా, ఒక నూతన విషయం చేర్చబడింది: దేవుని పరిశుద్ధాత్మ (8:1, 2, 4, 5, 9). ఆత్మద్వారా ఓటమికి బదులు విజయాన్ని మనం పొందగలం.

## మరణం మీద విజయం (8:11)

దేవుని బలాతిశయముచేత క్రీస్తు మృతులలోనుండి లేపబడ్డారు, అలాగే, మనలో నివసించు ఆత్మద్వారా మనముకూడా లేపబడతాము, మేలు చేసినవారైనా (యోహాను 5:28, 29), అందరు లేపబడతారుగనుక, రోమా 8:11 నిత్య జీవానికి లేపబడడాన్ని సూచించినట్టుంది.

## శోధనమీద విజయం (8:13)

అధ్యాయం 7లో పౌలు యిలా అడిగాడు, "ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?" (24 వచనం). ఆత్మచేత శరీరక్రియలను చంపగలమని అధ్యాయం 8లో అతడన్నాడు (13 వచనం). ఆత్మవలన అంతరంగ పురుషునియందు బలపరచబడగలమని అతడు మరియొక చోట అన్నాడు (ఎఫెసీయులకు 3:16; 20 వచనం చూడు). "ఎంత త్వరగా నేను క్రైస్తవ జీవితం జీవించగలనో అంత తొందరగా నేను క్రైస్తవుడనౌతాను; నేను బాప్తిస్మం పొందుతాను" అని ప్రజలు అంటుండగా నేను విన్నాను. క్రైస్తవుడవు కాకుండ – నీవు క్రైస్తవ జీవితాన్ని జీవించలేవని గ్రహించు – దేవుని ఆత్మ సహాయంగల దేవుని బిడ్డ మాత్రమే క్రైస్తవ జీవితాన్ని జీవించగలడు.

## తీర్మానపు లేమిమీద విజయం (8:14ఎ)

బైబిలు అంతటిలో, దేవుడు తన ప్రజలను "నడిపించినట్టు" చెప్పబడింది. పరిశుద్ధాత్మ క్రైస్తవులను నడిపిస్తున్నట్టు రోమా 8:14 సూచిస్తుంది. రెండు అత్యంతమైనవాటిని మనం విడిచిపెట్టాలి. వాటిలో మొదటిది, వారు చేసే ప్రతి తీర్మానానికి పరిశుద్ధాత్మయే బాధ్యుడని చెప్పుకునేవారు. రెండవది ఏ విధంగాను పరిశుద్ధాత్మ ప్రభావం తమమీద ఉండదని నమ్మేవారు. పరిశుద్ధాత్మ మనలను నడిపించడానికి పలు మార్గాలున్నాయి. మిక్కిలి నిశ్చయ మైనదియు (మరియు మిక్కిలి వేరైనదియు)నైన మార్గమేమంటే – ఆయన ప్రేరేపించిన మాటద్వారా (ఎఫెసీయులకు 6:17). ఇతర అవకాశాలలో దైవికమైన ముందు జాగ్రత్త చేర్చబడుతుంది (రోమా 8:28), "తెరవబడిన ద్వారం" వంటిది (1 కొరింథీయులకు 16:9 చూడు). ఆయన మన మనస్సాక్షి ద్వారా లేక భక్తిగల స్నేహితుల సలహాల ద్వారా "ఎలా" అనే విషయంలో మనం మౌఢ్యంగా ఉండనక్కరలేదు. ప్రాముఖ్యమైన విషయమేమంటే దేవుడు మన జీవితాల్లో పని చేస్తున్నాడని అర్థం చేసికోవాలి (కీర్తన 37:23 చూడు).

## అనిశ్చయితమీద విజయం (8:14బి-17, 23)

మనం బాప్తిస్మం పొందినప్పుడు దేవుడు తన ఆత్మను మనకు అనుగ్రహించాడన్న వాస్తవం మనం దేవుని పిల్లలమనియు, ఆయన వారసుల దీవెనలన్నియు మనకున్నవన డానికి బలీయమైన రుజువైయుంది. మనము "ఆత్మయొక్క ప్రథమ ఫలముల నొంది యున్నట్టు" వచనం 23 అంటుంది. పంటలో "ప్రథమ ఫలం" పంటలో మిగిలినది వస్తుందనడానికి హామియైయుంది. "ప్రథమ ఫలములు" అంటే ప్రాథమికంగా అదే "సంచకరవు" ఎఫెసీయులకు 1:13, 14 మరియు 2 కొరింథీయులకు 1:21, 22; 5:5లో ఉన్నట్టిదే. పరలోకమునకు యివ్వబడిన పరిశుద్ధాత్మ అను వరమే మనకు "గ్యారంటీ" (హామి). రోమా 8:16 యిలా అంటుంది, "మనము దేవుని పిల్లలమని **ఆత్మ** తానే మన **ఆత్మ**తో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు." తన ఆత్మ ద్వారా మనకొరకు దేవుడు ఏమి చేస్తున్నాడో మనం చూస్తుండగా, ఆయన మనలను ప్రేమిస్తున్నాడని, మనము ఆయన పిల్లలమని నమ్మిక కలిగించాడు. ఇది మనకు ధైర్యం పుట్టించాలి!

## బలహీనతమీద విజయం (8:26, 27)

కొన్నిసార్లు మనం బలహీనులుగా భావిస్తాం. మన బలహీనతలో పరిశుద్ధాత్మ మనకు సహాయము చేస్తున్నాడు. "సహాయము" అనేది మిశ్రమ పదం "తో తీసికొను" "ఎదురు వైపున నిలిచి" అని అర్థం. ఒక వ్యక్తి ఎత్తలేనంత పెద్ద వస్తువు. ఒక బలిష్ఠుడు నీతో కలిసి ఎదురుగా నిలిచి నీతో దానిని లేపుట అనే విషయాన్ని ఆలోచించు. జీవిత సవాలులకు సంబంధించి, ఆ ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ, నీవు అనే విషయాన్ని ఆలోచించు. జీవిత సవ్వాలులకు సంబంధించి, ఆ ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ, నీవు ఒంటరిగా చేయలేని పనికి సహాయం చేస్తాడు. పరిశుద్ధాత్మ మనకు సహాయం చేయ ఒక ప్రత్యేక ఉదాహరణను వచనం 26 యిస్తుంది: మనం ప్రార్థన చేసినప్పుడు ఆయన సహాయం చేస్తాడు.

## ముగింపు

ఆయన మన జీవితాల్లో పని చేయక ముందు పరిశుద్ధాత్మను గూర్చి ప్రతిదీ మనం గ్రహించవలసియుందా? లేదు, ఆత్మ మన జీవితాల్లో పని చేయడానికి తాళం, మనం "ఆత్మానుసారంగా జీవించడమైయుంటుంది" (4 వచనం). క్రొత్త నిబంధనలో కన్పిస్తున్నట్టు ఆత్మయొక్క ఆదేశాలకు మనం లోబడవలసియుంది. పరిశుద్ధాత్మ నీలో నిలిచియున్నాడా? లేనట్టయితే, నీవు క్రీస్తువాడవు కావు (9 వచనం): నీవు బాప్తిస్మం పొంది అద్భుతమైన ఈ వరమును పొందాలి!

---

సూచన

[1]ఎన్నడూ క్రైస్తవుడు కాని దూరస్థుడైన పాపిమీద (ఎన్నడే క్రైస్తవుడు కాని వానిమీద) "ఆత్మ నేరుగా పని చేస్తాడని" బైబిలు బోధించదు, దీన్ని నొక్కి చెప్పు.